ముగిసిన ఫ్యాకల్టీ శిక్షణ తరగతులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ మేనేజ్‌ మెంట్ కళాశాల ఆధ్వర్యంలో ఏఐ, జెనరేటివ్ ఏఐ అంశాలపై ఫిన్ ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఐదు రోజుల పాటు జరిగిన అధ్యాపకుల శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. కళాశాల ప్రిన్సిపల్ సింధు శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. మార్కెటింగ్, ఫైనాన్స్, ఆపరేషన్స్‌లో కృత్రిమ మేధ టూల్స్ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఫిన్ ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ దర్శిత్ రాయ్, ఆగ్నా ఫెర్నాండెజ్, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సింధు, అధ్యాపకులు

మేనేజ్‌మెంట్ అధ్యాపకులకు ఏఐపై ఐదు రోజుల శిక్షణ



- జేఎన్‌టీయూహెచ్ - ఫిన్‌ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా ఎఫ్‌డీపీ నిర్వహణ
- 25 మంది అధ్యాపకులకు జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజనీరింగ్‌పై శిక్షణ



నవతెలంగాణ - కేపీహెచ్‌బీ

మేనేజ్‌మెంట్ విద్యలో కృత్రిమ మేధస్సు (ఏఐ), జనరేటివ్ ఏఐ వినియోగంపై అధ్యాపకులకు అవగాహన కల్పించే లక్ష్యంతో జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ (యూసీఎంహెచ్), ఫిన్‌ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహించిన ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) శుక్రవారం ముగిసింది. నవంబర్ 2 నుంచి 6 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ శిక్షణలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీబినెస్ స్కూళ్లకు చెందిన 25 మంది సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. జనరేటివ్ ఏఐ వినియోగం, ఏఐ సాధనాలు, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ తదితర అంశాలపై సీనియర్ సాఫ్ట్‌వేర్ నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించారు. మార్కెటింగ్, ఫైనాన్స్, కార్యకలాపాల నిర్వహణ, మానవ వనరుల విభాగాల్లో కార్పొరేట్ సంస్థలు ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్న తీరుపై కేస్ స్టడీలను వివరించారు. ఈ శిక్షణ బోధనా రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు అధ్యాపకులకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ముగింపు కార్యక్రమంలో యూసీఎంహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సింధు, ఫిన్‌ఎక్స్ ఇన్‌స్టిట్యూట్ క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ దర్శిత్ రాయ్, డాక్టర్ ఆగ్నా ఫెర్నాండెజ్, వి. రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అధ్యాపకులను జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వి. జయలక్ష్మి అభినందించారు.

ఐఐటీహెచ్‌లో బీటెక్ విద్యార్థులకు పరిశోధనావకాశం

- మెకానికల్, ఏరోస్పేస్ విభాగాల్లో ఇంటర్న్‌షిప్

కంది, నవంబరు 17(ఆంధ్ర జ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, అధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించేందుకు సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్ మరో వినూత్న అవకాశాన్ని అందిస్తోంది. సంస్థలోని మెకానికల్ అండ్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'మాస్ట్రో' (మెకానికల్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ స్టూడెంట్ రీసెర్చ్ ఆపర్చునిటీ) పేరుతో సెమిస్టర్ కాలపరిమితితో పరిశోధన ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో చివరి సంవత్సరం బీఈ, బీటెక్ చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఐఐటీహెచ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. మెకానికల్, ఏరోస్పేస్, ప్రొడక్షన్, రోబోటిక్స్, మెకాట్రానిక్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు అర్హులు. అయితే తమ కోర్సులోని మొత్తం విద్యార్థుల్లో విద్యా రంగా మొదటి 20 శాతం స్థానాల్లో ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు ప్రతి నెలా రూ.7 వేల చొప్పున ఉపకార వేతనం అందజేస్తారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు డిసెంబరు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి.

జేఎన్‌టీయూలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు!

- నీలిట్‌తో కుదిరిన ఒప్పందం

హైదరాబాద్ సిటీ, నవంబరు 17(ఆంధ్ర జ్యోతి): నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నీలిట్)తో జేఎన్‌టీయూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. న్యూఢిల్లీలోని అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఇరు సంస్థల ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. ఇందులోభాగంగా జేఎన్‌టీయూ క్యాంపస్‌లో నీలిట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయడానికి 12వేల చదరపు అడుగుల స్పేస్‌ను వర్సిటీ ఉన్నతాధికారులు కేటాయించారు. నీలిట్ కేంద్రం ఏర్పాటు ద్వారా సెమీకండక్టర్ టెక్నాలజీస్, డేటా సైన్స్, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర రంగాల్లో వర్సిటీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించనున్నారు. జేఎన్‌టీయూ వైస్‌చాన్సలర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ జయలక్ష్మి, నీలిట్ రిజిస్ట్రార్ దురంధర్ తదితరులు పాల్గొన్నారు.



ఎంఓయూ పత్రాలను మార్చుకుంటున్న జేఎన్‌టీయూ, నీలిట్ ఉన్నతాధికారులు